క్లుప్తంగా

ఉద్యమకారులను విస్మరించిన సర్కార్

జిల్లా కార్యవర్గ సభ్యుడు మధు



నిరసన తెలుపుతున్న తెలంగాణ ఉద్యమకారులు

మొయినాబాద్‌రూరల్: స్వరాష్ట్ర సాధన కోసం పోరాడిన నాయకులను, కార్యకర్తలను ప్రభుత్వం గుర్తించడంలేదని.. తెలంగాణ ఉద్యమకారుల జిల్లా కార్యవర్గ సభ్యులు షాబాద్ మధు, మండల అధ్యక్షుడు మైపాల్ ఆరోపించారు. ఆదివారం మండల పరిధిలోని హిమాయత్‌నగర్ చౌరస్తాలో గల బాబు జగ్జీవన్‌రామ్, డాక్టర్ బీఆర్.అంబేద్కర్ విగ్రహాలకు పూలమాల వేసి నివాళి అర్పించారు. చేవెళ్లలో జరిగే తెలంగాణ ఉద్యమకారుల మహాసభకు బయలుదేరుతూ వారు మాట్లాడారు. కేసీఆర్ ప్రభుత్వం తొమ్మిదేళ్ల పాలనలో ఉద్యమకారులను పూర్తిగా విస్మరించిందన్నారు. ఇప్పటికైనా సీఎం కేసీఆర్ తెలంగాణ ఉద్యమకారులను గుర్తించాలని కోరారు. ఈ కార్యక్రమంలో అవినాష్, మండల మాజీ అధ్యక్షుడు రమేష్, నవీన్, ప్రభాకర్‌రెడ్డి, శ్యామ్, రత్నం పాల్గొన్నారు.

కదనభేరికి తరలిరండి

ఏబీవీపీ మండల కన్వీనర్ నరేష్



కరపత్రాలను ఆవిష్కరిస్తున్న నాయకులు

కొత్తూరు: సికింద్రాబాద్‌లోని పరేడ్ గ్రౌండ్‌లో ఆగస్టు 1వ తేదీన ఏబీవీపీ ఆధ్వర్యంలో నిర్వహించతలపెట్టిన కదన భేరి కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని ఏబీవీపీ మండల కన్వీనర్ నరేష్ చారి పిలుపునిచ్చారు. కొత్తూరులో ఆదివారం కదనభేరికి సంభందించిన కరపత్రాలను ఆయన ఆవిష్కరించారు. ఈ సందర్భంగా నరేష్ చారి మాట్లాడుతూ.. నీళ్లు, నిధులు, నియామకాల కోసం కొట్లాడి సాధించుకున్న తెలంగాణ పదేళ్ల కేసీఆర్ పాలనలో ఎంతో గోస పడిందన్నారు. అరకొర వస తులు, అ. ధ్వాన పరిస్థితిల్లో వసతి గృహాలు ఉన్నాయని, వాటిని పాలకులు పట్టించుకున్న పాపన పోవడం లేదని మండిపడ్డారు. విద్యావ్యవస్థను భ్రష్టు పట్టించిన కేసీఆర్‌కు వచ్చే ఎన్నికల్లో తగిన బుద్ధి చెప్పాలని పిలుపునిచ్చారు. ఏబీవీపీ నాయకులు శివకుమార్ చారి, విష్ణు, కార్తీక్, ప్రవీణ్, ప్రకాష్ పాల్గొన్నారు.

పేదల అభ్యున్నతికి కృషి

రాజేంద్రనగర్: ప్రధానమంత్రి నరేంద్రమోదీ నాయకత్వంలో పేద ప్రజల అభ్యున్నతికి ఎనలేని కృషి అందిస్తున్నారని బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు వై.శ్రీధర్ అన్నారు. రాజేంద్రనగర్ డివిజన్ బీజేపీ అధ్యక్షుడు బాబురావు ఆధ్వర్యంలో ఆదివారం ప్రధాని 103వ మన్‌కీబాత్ కార్యక్రమాన్ని వీక్షించారు. ఎస్సీ మోర్చా ప్రధాన కార్యదర్శి ఈ.వేణుగోపాల్, జ్ఞానేశ్వర్ తదితరులున్నారు.

అత్తాపూర్‌లో..

అత్తాపూర్: ప్రధాని నరేంద్రమోదీ మన్‌కీబాత్ 103వ ఎపిసోడ్‌ను అత్తాపూర్ డివిజన్ సర్దార్ వల్లభాయ్ పటేల్ శక్తి కేంద్రం బూత్ నెంబర్ 230లో శక్తికేంద్రం సహ ఇన్‌చార్జి నారగూడెం సోమనాథ్‌రెడ్డి ఆధ్వర్యంలో వీక్షించారు. ఈ కార్యక్రమానికి చేవెళ్ల పార్లమెంట్ కన్వీనర్ నారగూడెం మల్లారెడ్డి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. 103వ మన్‌కీ బాత్ ఎపిసోడ్‌లో ప్రధాని నరేంద్రమోదీ అనేక కీలకమైన విషయాలపై చర్చించారన్నారు. మన దేశ పురాణాలు, సంస్కృతి, సంప్రదాయాలకు సంబంధించిన చిత్రకళల ప్రదర్శన మహారాష్ట్రలోని ఛత్రపతి శివాజీ, తుల్జాభవానీ ఆశీర్వచనాలు తీసుకునే చిత్రకళాలను ప్రదర్శనశాలలోఉంచడం సంతోషకరమైన విషయాలన్నారు. అన్ని రాష్ట్రాల క్రీడాకారులను ప్రోత్సహించేందుకు భారత ప్రభుత్వం ఎన్నో రకాల అవకాశాలను కల్పిస్తోందన్నారు. ఆగస్టు 15 నాటికి దేశంలోని అన్ని రాష్ట్రాల్లో తిరంగా కార్యక్రమాలు నిర్వహించాలని ఆదేశించారు. అత్తాపూర్ డివిజన్ బీజేపీ అధ్యక్షుడు సాబాద విజయ్‌కుమార్, స్వప్న, డివిజన్ ప్రధాన కార్యదర్శి సాయియాదవ్, కృష్ణ, మ్యాడం రాము, శ్రీరామ్ తదితరులు పాల్గొన్నారు.

సభ్యుల సహకారంతోనే ఆర్థిక ఉన్నతి

రాజేంద్రనగర్: చిన్న మొత్తాల పొదుపులతో సహాయ సహకారాల పొదుపు సంఘాలు ఆర్థిక ఉన్నతికి దోహదం చేస్తున్నాయని భవాన రుషి పద్మశాలి పొదుపు సంఘం అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు ఏర్వ సత్యనారాయణ, విజయ్‌కుమార్‌లు అన్నారు. సభ్యుల క్రమశిక్షణ సంఘాభివృద్ధికి బాటలు వేస్తుందని వారు ఈ సందర్భంగా గుర్తు చేశారు. ఆదివారం పొదుపు సంఘం 10వ వార్షికోత్సవం మార్కండేయ భవన్ ఆవరణలో నిర్వహించారు. గతేడాది సభ్యుల పొదుపులు, అప్పులు, సభ్యుల నుంచి చేసిన వసూళ్లు, ఆదాయం తదితర అంశాలతో కూడిన వార్షిక నివేదికను సభ్యులకు తెలియజేశారు. ఆడిటర్ 2022–23 అడిట్‌చేసే విధానం, సంఘం ఆర్థికంగా ముందుకు కొనసాగుతున్న వివరాలను వివరించారు. ప్రస్తుతం 635 మంది సభ్యులతో సుమారు రూ.2కోట్ల టర్నోవర్‌తో సజావుగా కొనసాగుతుందన్నారు.

రహదారులు ధ్వంసం



కోతకు గురైన గంగన్నగూడ రోడ్డు



రామచంద్రాపూర్ రోడ్డుపై గుంతలు

- వరుస వర్షాలకు దెబ్బతిన్న రోడ్లు
- ప్రమాదాలబారిన పడుతున్న వాహనదారులు
- పట్టించుకోని ప్రజాప్రతినిధులు, అధికారులు

కొందుర్గు: వారం రోజులుగా కురుస్తున్న ఎడతెరిపిలేని వర్షాలకు కొందుర్గు జిల్లేడ్ చౌదరిగూడ మండలంలో వివిధ గ్రామాలకు వెళ్లే రోడ్లు పూర్తిగా దెబ్బతిన్నాయి. రోడ్లన్నీ గుంతలు పడి వాహనాల రాకపోకలకు ఇబ్బందిగా మారింది. దీంతో వాహనదారులు రోడ్లపై వెళ్లాలంటేనే భయపడుతున్నారు. ఎప్పుడు ఏ ప్రమాదం జరుగుతుందో అని జంకుతున్నారు. కొందుర్గు మండలం రామచంద్రాపూర్ నుంచి రేగడిచిల్కమర్రి వెళ్లే రోడ్డుపై బైరంపల్లి, ఉత్తరాసిపల్లి గ్రామాల వద్ద పూర్తిగా గుంతలు పడిఉంది. ఇక కొందుర్గు, రామచంద్రాపూర్, లాల్‌పహాడ్ ముఖ్య కూడలిలో ఆర్‌అండ్‌బీ రోడ్డు పూర్తిగా గుంతలు పడింది. తంగెళ్లపల్లి, శ్రీరంగాపూర్, గంగన్నగూడ, ఉమ్మెంత్యాల రోడ్లు వర్షాలకు దెబ్బతిన్నాయి. గంగన్నగూడ వంతెన పూర్తిగా ధ్వంసమైపోయింది. ఇక జిల్లేడ్‌చౌదరిగూడ మండలం జాకారం, గాలిగూడ, పద్మారం రోడ్లు గుంతలు పడి వాహనాల రాకపోకలకు ఇబ్బందిగా మారింది. ఇప్పటికైనా అధికారులు స్పందించి వర్షాలకు దెబ్బతిన్న రోడ్లను పరిశీలించి మరమ్మతులు చేయించాలని వాహనదారులు కోరుతున్నారు.

“ప్రమాదాలు జరుగుతున్నాయి



రామచంద్రాపూర్ చౌరస్తాలో పెద్ద గుంతలు ఏర్పడ్డాయి. కనీసం ద్విచక్రవాహనాలు వెళ్లడానికి కూడా వీలుపడట్లేదు. పెద్ద వాహనాలు గుంతలో పడితే అంతే సంగతులు. కొత్తవారు ఈ దారిలో వెళ్తే ఎక్కడ ఏ గుంత ఉంటదో తెలియక ప్రమాదాలు జరిగే ఆస్కారం ఉంది. గుంతలను పూడ్చాలి.

– షానవాజ్, రామచంద్రాపూర్

గుంతలు పూడ్చాలి



వర్షాలకు దెబ్బతిన్న రోడ్లను వెంటనే సర్వేచేసి యుద్ధప్రాతిపదికన బాగుచేయించాలి. లేనిచో వాహనదారుల ప్రాణాలకే ప్రమాదం. అధికారులు, పాలకులు స్పందించని యెడల ప్రజలతో కలిసి ఆందోళన కార్యక్రమాలు చేపడుతాం.

– జంగయ్య, సీపీఐ జిల్లా కార్యవర్గ సభ్యుడు

బీఆర్‌ఎస్‌తోనే నియోజకవర్గ అభివృద్ధి



చేవెళ్ల: బాధితురాలికి ఆర్థిక సహాయం అందజేస్తున్న ఎమ్మెల్యే యాదయ్య

ఎమ్మెల్యే కాలె యాదయ్య

చేవెళ్ల: నియోజకవర్గ అభివృద్ధికి నిరంతరం పాటు పడుతానని చేవెళ్ల ఎమ్మెల్యే కాలె యాదయ్య అన్నారు. ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఆదివారం ఆయన మాట్లాడారు. ఎన్నికల్లో ఇచ్చిన హామీ ప్రకారం సీఎం కేసీఆర్ జీఓ 111ను తొలగించి ఈప్రాంత ప్రజలకు మేలు చేశారన్నారు. నియోజకవర్గానికి రెండువైపులా ఉన్న ఈసీ, మూసీ వాగులపై బ్రిడ్జిలను నిర్మించి ప్రజల కష్టాలు తీర్చినట్లు చెప్పారు. ఈ ప్రాంత ప్రజలు నన్ను రెండుసార్లు ఎమ్మెల్యేగా గెలిపించారని.. ప్రభుత్వం ఈసారి కూడా నాకే ఇక్కడి టికెట్ కేటాయిస్తుందని మరోసారి ప్రజలు ఆశీర్వదించాలన్నారు. మండల అధ్యక్షుడు ప్రభాకర్, మార్కెట్ కమిటీ చైర్మన్ వెంకటరంగారెడ్డి, నాయకులు రమణారెడ్డి, క్రిష్టారెడ్డి, చంద్రశేఖర్, వెంకటేష్, రాఘవేందర్‌రెడ్డి, గని, జంగయ్య, తదితరులు ఉన్నారు.

పేదలకు అండగా ఉంటాం..

చేవెళ్ల: నిరుపేదలకు ప్రభుత్వం ఎప్పుడూ అండగా ఉంటుందని ఎమ్మెల్యే యాదయ్య అన్నారు. చేవెళ్ల మండలంలోని దామరగిద్ద గ్రామంలో ఇటీవల కురిసిన వర్షాలకు ఇల్లు కూలిన జేజ వినోద ఇంటిని ఆదివారం స్థానిక నాయకులతో కలిసి ఎమ్మెల్యే పరిశీలించారు. ఈసందర్భంగా సర్పంచ్ వెంకటేశంగుప్తా ఆధ్వర్యంలో బాధితురాలికి ఎమ్మెల్యే రూ.25వేలు, ఎంపీపీ విజయలక్ష్మి రూ.25వేలు వ్యక్తిగతంగా ఆర్థిక సహాయం అందజేశారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ..బాధితులను ప్రభుత్వం అన్ని విధాలుగా ఆదుకుంటుందని చెప్పారు. త్వరలో ప్రభుత్వం అందించే గృహలక్ష్మీపథకం కింద ఇల్లు అందించే ఏర్పాటు చేస్తామని బాధితులకు హామీ ఇచ్చారు. ఆయన వెంట మార్కెట్ కమిటీ చైర్మన్ వెంకటరంగారెడ్డి, పామెన ఎంపీటీసీ సత్యనారాయణచారి, డైరెక్టర్ క్రిష్ణ, బీఆర్‌ఎస్ నాయకులు రమణారెడ్డి, క్రిష్టారెడ్డి, ప్రభాకర్, వార్డుసభ్యులు, గ్రామస్తులు ఉన్నారు.

నిధులు మంజూరు చేయండి



ఎమ్మెల్యే యాదయ్యకు వినతిపత్రం అందిస్తున్న నాయకులు

ఎమ్మెల్యే యాదయ్యకు నాయీ బ్రాహ్మణ సంఘం నేతల వినతి

శంకర్‌పల్లి: నాయీబ్రాహ్మణ సంఘం భవన నిర్మాణానికి నిధులు మంజూరు చేయాలని శంకర్‌పల్లి నాయీగ్రాహ్మణ సంఘం సభ్యులు ఆదివారం ఎమ్మెల్యే కాలె యాదయ్యకు వినతిపత్రం అందించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. శంకర్‌పల్లి మున్సిపల్ పరిధిలోని వివేకానంద కాలనీ పరిసరాల్లో గతంలో స్థలం కేటాయించడం జరిగిందని.. భవన నిర్మాణం కోసం ప్రభుత్వం తరుపున నిధులు మంజూరు చేయాలని కోరారు. ఎమ్మయే సానకూలంగా స్పందించారు. ఈ కార్యక్రమంలో శంకర్‌పల్లి మున్సిపల్ చైర్‌పర్సన్ విజయలక్ష్మీ, వైస్ చైర్మన్ వెంకట్‌రాంరెడ్డి, కౌన్సిలర్లు చంద్రమౌళి, శంకర్‌పల్లి నాయీబ్రాహ్మణ సంఘం అధ్యక్షుడు విజయభాస్కర్, ఉపాధ్యక్షుడు యాదగిరి, సభ్యులు నర్సింహులు, వెంటేష్, ప్రవీణ్, గోపాల్, రవి, రమేష్, సూర్యప్రకాష్, నాని, బాలు పాల్గొన్నారు.

జీపీ కార్మికులకు కాంగ్రెస్ సంపూర్ణ మద్దతు

టీపీసీసీ ప్రధాన కార్యదర్శి వీర్లపల్లి శంకర్



కార్మికులకు ఆర్థిక సహాయం అందజేస్తున్న వీర్లపల్లి శంకర్

షాద్‌నగర్‌రూరల్: సమ్మెలో ఉన్న గ్రామ పంచాయతీ కార్మికుల న్యాయమైన డిమాండ్లను వెంటనే పరిష్కరించాలని టీపీసీసీ ప్రధాన కార్యదర్శి వీర్లపల్లిశంకర్ డిమాండ్ చేశారు. పట్టణంలోని మండల పరిషత్ కార్యాలయం ఎదురుగా గ్రామ పంచాయతీ కార్మికులు చేపట్టిన సమ్మెకు ఆదివారం ఆయన మద్దుతు తెలిపారు. కార్మికులకు రూ.10వేల ఆర్థిక సహాయాన్ని అందజేశారు. జీపీ కార్మికుల సమ్మెకు కాంగ్రెస్ పార్టీ పూర్తి మద్దతు ఇస్తుందని, సమస్యలను పరిష్కరించే వరకు కార్మికుల పక్షాన పోరాడుతామని అన్నారు.ఈ కార్యక్రమంలో బాబర్‌ఖాన్, బాల్‌రాజ్‌గౌడ్, చల్లాశ్రీకాంత్‌రెడ్డి, కొమ్ముక్రిష్ణ, కుమార్‌గౌడ్, ముబారక్, హలీం, శేఖర్, రాయికల్ శ్రీనివాస్, రఘుగౌడ్, వెంకటేష్‌గౌడ్, రాఘవేందర్‌గౌడ్, రాములుయాదవ్, మనోహర్‌గౌడ్, సాయిలు, అంజద్, హైదర్‌గోరి, సీతారాం, మల్లేష్, సురేష్, రాజు, నవీన్, సురేష్‌గౌడ్, అశోక్ తదితరులు పాల్గొన్నారు.

బాధితులను ఆదుకోవాలి..

కొందుర్గు: కాంగ్రెస్ పార్టీ ఎల్లప్పుడు పేదల సంక్షేమం కోసమే పనిచేస్తుందని పీసీసీ ప్రధాన కార్యదర్శి వీర్లపల్లి శంకర్ అన్నారు. కొందుర్గు మండల కేంద్రంలో ఇటీవల కురిసన వర్షాలకు ఇండ్లు కూలిపోయి ఇబ్బందులు పడుతున్న బాధితులను ఆదివారం ఆయన పరామర్శించారు. ఈ సందర్భంగా వారికి ఆర్థిక సహాయంతోపాటు బియ్యం, నిత్యావసర సరుకులు పంపిణీ చేశారు. వర్షాలకు దెబ్బతిన్న ఇళ్లపై విచారణ జరిపి వారిని ఆదుకోవాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ మండల అధ్యక్షుడు కృష్ణారెడ్డి, ఎస్సీసెల్ మండల అధ్యక్షుడు నరేందర్, బ్లాక్ కాంగ్రెస్ వైస్ ప్రెసిడెంట్ యాదయ్య, నాయకులు మల్లేష్‌గౌడ్, రవీందర్, పద్మారావు, జీబీ కృష్ణ యూసుఫ్ పటేల్, రవి, రాజు, రాజేందర్ గౌడ్, మహమ్మద్, హైమత్ పాల్గొన్నారు.

అంబేడ్కర్ విగ్రహ ఏర్పాటుకు శంకుస్థాపన



శంకుస్థాపన చేస్తున్న నాయకులు

కొత్తూరు: మున్సిపాలిటీ పరిధిలోని స్టేషన్ తిమ్మాపూర్‌లో చేగూరు రోడ్డులో అంబేడ్కర్ విగ్రహ ఏర్పాటుకు ఆదివారం స్థానిక నాయకులు శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. రాజ్యాంగ రచయిత అంబేడ్కర్ విగ్రహాన్ని వస్పుల మహేందర్ తన సొంత డబ్బుతో ఏర్పాటు చేస్తున్నారని.. గ్రామస్తులందరూ సహకరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో నాయకులు మహేందర్, రమాదేవి, సుధాకర్, పాశం కృష్ణ, శ్రీను, సురేష్, గని తదితరులు పాల్గొన్నారు.

బాధితులకు నష్టపరిహారం ఇవ్వాలి: టీడీపీ

మొయినాబాద్: ఇటీవల కురిసిన భారీ వర్షాలతో దెబ్బతిన్న పంటలకు ప్రభుత్వం నష్టపరిహారం ఇవ్వాలని టీడీపీ నేత వెంకట్‌రెడ్డి డిమాండ్ చేశారు. ఆదివారం ఆయన మొయినాబాద్‌లో మాట్లాడుతూ.. భారీ వర్షాల కారణంగా జిల్లాలో చాలావరకు కూరగాయలు, పూలు, ఆకుకూరలు, పత్తి, మొక్కజొన్న, జొన్న తదితర పంటలు దెబ్బతిన్నాయన్నారు. దెబ్బతిన్న పంటలను గుర్తించి రైతులకు నష్టపరిహారం ఇవ్వాలన్నారు.

అల్వాల, చౌలపల్లిలో స్వచ్ఛ సర్వేక్షణ్ సర్వే

కేశంపేట: కేంద్ర ప్రభుత్వ మినిస్ట్రీ ఆఫ్ రూరల్ డెవలప్మెంట్ ద్వారా ఇప్సాస్ అనే సంస్థ సభ్యులు మండల పరిధిలోని అల్వాల, చౌలపల్లి గ్రామాల్లో ఆదివారం స్వచ్ఛ సర్వేక్షణ్ పనులకు సంబంధించి సర్వే నిర్వహించారు. అ ల్వాల గ్రామంలో సాయి మౌనిక, చౌలపల్లిలో నాగశైని పాల్గొని సర్వేను కొనసాగించారు. ఈ సందర్భంగా వారు ఆన్‌లైన్‌లో కేంద్ర ప్రభు త్వం అడిగిన వివరాలను నమోదు చేశారు. ఆయా కార్యక్రమాల్లో ఎంపీడీఓ రవిచంద్రకుమార్‌రెడ్డి, అల్వాల, చౌలపల్లి గ్రామాల సర్పంచ్‌లు శ్రీలత, వీరేష్, ఎపీఎం భగవంతు, ఎంపీఓ నర్సింహులు, శ్రీను, నీలకంఠ బాబు, పంచాయతీ కార్యదర్శులు పాల్గొన్నారు.

గ్రామాల్లో సమస్యలను పరిష్కరిస్తాం

ఎమ్మెల్యే అంజయ్య యాదవ్



గిరిజన మహిళలతో మాట్లాడుతున్న ఎమ్మెల్యే అంజయ్య యాదవ్

నందిగామ: మీ కాలనీల్లో ప్రధాన సమస్యలు ఏమున్నాయి.. ఎన్నిరోజుల నుంచి సమస్యలు ఎదుర్కొంటున్నారు.. సమస్య పరిష్కారానికి కావాల్సిన నిధులెన్ని.. అంటూ స్థానిక ఎమ్మెల్యే అంజయ్య యాదవ్ నందిగామ మండలంలోని పలు గ్రామాలలో ఆదివారం కలియతిరిగారు. మండల పరిధిలోని ధన్‌సింగ్ తండా, చాకలిగుట్ట తండా, తాటిగడ్డ తండా, రంగాపూర్, సత్యేంద్రిగూడ, సంగీగూడ, మేకగూడ, కోయిల్ బాయి తండా, నాట్కో క్వార్టర్స్ తదితర గ్రామాల్లో ఎమ్మెల్యే అంజయ్య యాదవ్ ఆదివారం సుడిగాలి పర్యటన చేశారు. గ్రామాలు, తండాల్లో రోడ్లు, సీసీ రోడ్లు, మురుగుకాల్వలు తదితర వాటిని పరిశీలించారు. సాధ్యమైనంత త్వరగా గ్రామాల్లో నెలకొన్న సమస్యలను పరిష్కరిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో జెడ్పీ వైస్ చైర్మన్ ఈట గణేష్, మేకగూడ పీఏసీఎస్ చైర్మన్, డీసీసీబీ డైరెక్టర్ మంజులారెడ్డి, సర్పంచ్‌లు రాజునాయక్, రమేష్‌గౌడ్ పీఏసీఎస్ చైర్మన్లు అశోక్, రాజ్ గోపాల్, మాజీ చైర్మన్ విఠల్, బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు పద్మారెడ్డి, ఎంపీటీసీ రాజు నాయక్, నాయకులు రవికుమార్, విజయ్‌నాయక్, తులసీరాం నాయక్, గోపాల్‌నాయక్, రాంబాల్ నాయక్, రాజ్యలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

పూర్వ విద్యార్థుల సమ్మేళనం



తాళ్లపల్లి జెడ్పీహెచ్ఎస్ 2006-07 బ్యాచ్ విద్యార్థులు

షాబాద్: పూర్వ విద్యార్థులు ఒకచోట సమావేశమై వారి చిన్ననాటి జ్ఞాపకాలను గుర్తు చేసుకున్నారు. షాబాద్ మండలంలోని తాళ్లపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 2006–07 సంవత్సరంలో పదవ తరగతి చదువుకున్న విద్యార్థులు ఆదివారం మండలంలోని నాగరగూడ సమీపంలోని ఓ ఫంక్షన్‌హాల్‌లో పూర్వ విద్యార్థుల సమ్మేళనం నిర్వహించారు. ఈసందర్భంగా వారంతా ఒక్కచోట చేరి వారికి చదువు చెప్పిన గురువులను ఘనంగా సన్మానించారు. సంతోషంగా గడిపారు. ఈకార్యక్రమంలో ఉపాధ్యాయులు, పూర్వ విద్యార్థులు పాల్గొన్నారు.

మున్సిపాలిటీలో విలీనం వద్దు



జీపీ కార్యాలయం ఎదుట నిరసన తెలుపుతున్న గ్రామస్తులు

జనవాడ గ్రామస్తుల నిరసన

శంకర్‌పల్లి: జనవాడ గ్రామాన్ని మోకిల మున్సిపాలిటీలో విలీనం చేయకూడదని శంకర్‌పల్లి మండల బీఆర్ఎస్ పార్టీ ప్రధాన కార్యదర్శి, జనవాడ గ్రామ వార్డుసభ్యుడు గొడిచర్ల వెంకటేష్ ఆధ్వర్యంలో ఆదివారం నిరసన కార్యక్రమం చేపట్టారు. గ్రామస్తులతో కలిసి ర్యాలీ నిర్వహించారు. 'మున్సిపాలిటీ వద్దూ.... గ్రామ పంచాయతీ ముద్దూ' అంటూ నినాదాలు చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. మున్సిపాలిటీగా ఏర్పడితే ఎటువంటి అభివృద్ధి చెందదని ఆగ్రహం వ్యక్తం చేశారు. మున్సిపాలిటీలో విలీనం చేస్తే నాలుగింతల ఇంటిపన్ను పెరుగుతుందన్ని అన్నారు. జనవాడ గ్రామాన్ని గ్రామ పంచాయతీగా కొనసాగేలా చూడాలని అన్నారు. అనంతరం చేవెళ్ల ఎమ్మెల్యే కాలె యాదయ్యకు వినతిపత్రం అందించారు. ఈ కార్యక్రమంలో జనవాడ ఎంపీటీసీ నాగేందర్, రాయదుర్గం పీఏసీఎస్ చైర్మన్ అరవింద్‌రెడ్డి, వైస్ చైర్మన్ నర్సింహ, ఉపసర్పంచ్ లలిత, కోఆప్షన్ సభ్యుడు గోపాల్ పాల్గొన్నారు.

బీఆర్‌ఎస్‌వి ప్రజావ్యతిరేక విధానాలు

ఇంటింటి ప్రచారంలో కాంగ్రెస్ నేతలు



కొత్తూరు: ఇంటింటి ప్రచారంలో కాంగ్రెస్ నాయకులు

షాద్‌నగర్: రాష్ట్రంలో బీఆర్ఎస్ ప్రభుత్వం అవలంభిస్తున్న ప్రజావ్యతిరేక విధానాలను ఎండగట్టాలని తాలుకా యువజన కాంగ్రెస్ కార్యనిర్వాహణ అధ్యక్షుడు సయ్యద్‌ఖదీర్ అన్నారు. ఆదివారం ఫరూఖ్‌నగర్ మండల పరిధిలోని భీమారం గ్రామంలో సయ్యద్‌ఖదీర్ ఆధ్వర్యంలో ఇంటింటి ప్రచారాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ...రాష్ట్రంలో సీఎం కేసీఆర్ ఏకపక్ష నిర్ణయాలతో అవినీతి పాలన చేస్తున్నారని ఆరోపించారు. ఎన్నికల సమయంలో మాయమాటలు చెప్పి అమాయక ప్రజలను మోసం చేస్తూ అధికారంలోకి వచ్చిన కేసీఆర్ ఇచ్చిన హామీలను నెరవేర్చకుండా కాలం గడుపుతున్నారన్నారు. బీఆర్ఎస్ పాలనలో అన్నివర్గాల ప్రజలకు తీరని అన్యాయం జరుగుతుందని అన్నారు. పేదల కష్టాలు, కన్నీళ్లు పోవాలంటే కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రావాలని అన్నారు. నిరుపేదల అభివృద్ధి, సంక్షేమం కాంగ్రెస్‌తోనే సాధ్యమని అన్నారు. రాబోయే ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీని గెలిపించి సీఎం కేసీఆర్ పాలనకు చరమగీతం పాడాలని అన్నారు. ఈ కార్యక్రమంలో యువజన కాంగ్రెస్ మండల అధ్యక్షుడు గణేష్, నాయకులు లక్ష్మయ్య, సత్యం, యాదయ్య, చెన్నయ్య, శేఖర్‌యాదవ్, యాదయ్య, శ్రీశైలం, వీరేష్, యాదయ్య, వీరయ్య, నర్సింహులు, మల్లయ్య, రాజేందర్, రాజు, రమేష్, శ్రీధర్, రవి, అంజద్, మహ్మద్‌గౌస్, శేఖర్, గిరిధర్, సంతోష్, మల్లేష్‌నాయక్, రామునాయక్ పాల్గొన్నారు.

కాంగ్రెస్ పార్టీకి పట్టం కట్టండి..

కొత్తూరు: రానున్న ఎన్నికల్లో అధికార బీఆర్ఎస్‌కు బుద్ధి చెప్పి కాంగ్రెస్ పార్టీకి పట్టం కట్టాలని కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు హరినాథ్‌రెడ్డి అన్నారు. మండల పరిధిలోని మల్లాపూర్‌లో ఆదివారం గడపగడపకు శంకరన్న బృందం కార్యాక్రమాన్ని పార్టీ అధ్యక్షుడు హరినాథ్‌రెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామంలోని ప్రతి గడప తిరిగి కాంగ్రెస్ పార్టీ ప్రకటించిన డిక్లరేషన్ వివరాలను గ్రామస్తులకు వివరించారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చినట్లయితే రైతులకు రూ.2లక్షల రుణమాఫీ, ఆడబిడ్డలకు రూ 500 గ్యాస్ సిలిండర్, ఇంట్లో ఇద్దరు వృద్ధులు ఉన్నట్లయితే రూ.8వేల పెన్షన్, భూమిలేని కూలీలకు ఏడాదికి రూ.12 వేల పంపిణీ తదితర సంక్షేమ పథకాలను అందిస్తామని వివరించారు. అదేవిధంగా నిరుద్యోగ యువతను ఆదుకునేందుకు అధికారంలోకి వచ్చిన మొదటి ఏడాది 2లక్షల ఉద్యోగాలకు నోటిఫికేషన్ ఇస్తామని, తెలంగాణ ఉద్యమకారులకు ప్రభుత్వ గుర్తింపు కార్డు అందిస్తామని, ఉపాధి అవకాశాలు కల్పిస్తామని హామీ ఇచ్చారు. సంక్షేమ పాలన కోసం కాంగ్రెస్ పార్టీని గెలిపించాలని సూచించారు. బీఆర్ఎస్‌కు ప్రజలే తగిన గుణపాఠం చెప్పాలన్నారు. కాంగ్రెస్‌తోనే నిరుపేదలకు న్యాయం జరుగుతుందన్నారు. నాయకులు రాందాస్‌నాయక్,కృష్ణయ్య, దయానంద్, కొమ్ము కృష్ణ, శేఖర్, శ్రీనివాస్ నాయక్, బాలు, సున్, వెంకట్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

సందేశాత్మక పాటలను ఎంచుకోవాలి

మాజీ ఎంపీపీ విశ్వనాథం



బోనాల సీడీని ఆవిష్కరిస్తున్న విశ్వనాథం, నేతలు

కేశంపేట: యువత ఒక లక్ష్యాన్ని ఎంచుకొని దానిని సాధించే దిశగా పనిచేయాలని మాజీ ఎంపీపీ సజ్జల విశ్వనాథం అన్నారు. గ్రామానికి చెందిన సందీప్ అనే యువకుడు రచన, గాయంతో చేసిన అమ్మవారి బోనాల వీడియా సాంగ్‌ను మండల కేంద్రంలోని చర్ల మైసమ్మ దేవాలయంలో ఆదివారం అవిష్కరించారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న మాజీ ఎంపీపీ సజ్జల విశ్వనాథం బోనాల సీడీని ఆవిష్కరించి మాట్లాడుతూ... యువత సందేశాత్మక పాటలను ఎంచుకోవాలని అన్నారు. నేటి సమాజంలో పాటలు యువతను విపరీతంగా ప్రభావితం చేస్తున్నాయని ఆయన అన్నారు. కాబట్టి సామాజిక మార్పు కోసం యువత ముందుకు సాగాలని ఆయన కోరారు. యువత చెడువ్యసనాల పట్ల దూరంగా ఉండి, వివిధ మార్గాలను ఎంచుకోని అందులో విజయం సాధించి తల్లిదండ్రులకు, గ్రామానికి మంచిపేరు తీసుకురావాలని కోరారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ వెంకట్‌రెడ్డి, దశరథ, శివాజీ, యాదయ్య, గోపాల్, సందీప్, అనిల్, శివ, ఉజ్వల్ తదితరులు పాల్గొన్నారు.